యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 17 2018 ఏప్రిల్ 16-30 పేజీలు : 8

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.



శరీరాన్ని మించిన క్షేత్రంలేదు. మనస్సుని మించిన తీర్థం లేదు.

- డా.గరికపాటి నరసింహారావు



**మనిషికి లేనిది :**


హృదయపూర్వకంగా క్షమించమని అడగడం!

- డా.భాస్కర రాజు
విశాఖపట్నం




భయపడేవాడు మొదలుపెట్టకూడదు. మొదలుపెట్టాక భయపడకూడదు

- వెంకటేష్
నమోవెంకటేశ చిత్రంలో




దైవత్వాన్ని గూర్చి లోకాన అనేక తర్క వితర్కాలను మనం వింటుంటాం. దేవుని ఉనికిని గూర్చి ఒక్కొక్కరు ఒకోలా చెబుతుంటారు. ఎవరి సిద్ధాంతాలను వారు ఆచరిస్తూ వాటిని అనేకులకు బోధిస్తుంటారు. ఎవరేమి బోధించినా... అత్యధిక శాతం వారు మాత్రం తమ పాపాలు పోవాలంటే దేవునికి బలి ఇవ్వాలనే నమ్మిక గలవారిగానే కనబడ్తారు. తమ తమ స్తోమతలను బట్టి పక్షులనుండి జంతువుల వరకు అనేకరకాల జీవులను బలియిస్తుంటారు. ఆయా బలుల ద్వారా అప్పటి వరకు తాము చేసిన పాపాలు తుడిచి పెట్టుకుపోతాయనే నమ్ముతారు. దీన్ని గూర్చి లోకంలో గల అనేక గ్రంథాల్లో వ్రాయబడినట్లును చూడగలం. చరిత్రలోను బలులను గూర్చి చదవగలం. క్రైస్తవులు దేవుని గ్రంథంగా నమ్మే పరిశుద్ధగ్రంథంలోను బలులను గూర్చి వ్రాయబడింది. యేసుక్రీస్తుకు ముందున్న తరమువారు తమ పాపాలను పోగొట్టుకొనేందుకు దేవునికి బలులు అర్పించినట్లు పరిశుద్ధగ్రంథంలోను చూడగలం. కొన్ని లేఖనాల భావము సంపూర్ణంగా గ్రహిస్తే దేవుని ఉద్దేశ్యం అర్థమై ఎవరికైనా ఆశ్చర్యం కల్గిస్తుంది. 2లో

## ప్రశ్నలు



1) సూదిబెజ్జము అనగానేమి? "నూతన నిబంధన"

2) కోరేషు తల్లిదండ్రులెవరు? "పాత నిబంధన"

**మీ జవాబులకు గడువు : మే నెల 31 వరకు**

**ఖచ్చితమైన జవాబులకు బహుమతి 500/- రూ.లు**

**'క్రైస్తవనాడు' ద్వారా చెల్లింపబడును**

ప్రశ్నోత్తరుడు : **డా.జాన్ దేవదాస్**
హైద్రాబాద్

జవాబులు ఎక్కువమంది చెబితే చీట్లువేసి వారిలో ఇద్దరిని ఎన్నికచేసి, ఆ వివరాలు జూన్ మొదటి 'క్రైస్తవనాడు'లో ప్రచురిస్తాం.. బహుమతులు పంపిస్తాం! దేవుని వాక్యం యెడల అనేకులకు ఆసక్తి కలిగించి పురిగొల్పాలన్న డా.జాన్ దేవదాస్‌గారి ఆలోచనబట్టి రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమ కొనసాగింపుపై మీ అభిప్రాయాలనూ ఆహ్వానిస్తున్నాం - బ్రదర్ వై.కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్).

# విజయనగరం తదితర జిల్లాల్లోనున్న బాప్టిస్ట్ సంఘాల్లో... ఏం జరుగుతోంది?

## ప్రముఖ సంఘాలుగా పేరెన్నికగన్న బాప్టిస్ట్ సంఘాల్లో గొడవలెందుకు? సంఘకాపర్ల ధోరణేంటి? 'ధనం' వివాదాలకు మూలమైందా?

మే నెల 16-31 'క్రైస్తవనాడు' పేపరు నుంచి ఆ యా వివరాలు ప్రచురిస్తాం. చదవండి... వాటినుంచి సంఘాలు నేర్చుకోవాల్సింది ఉందా లేదా అన్నది ఎరగండి! వాటిపై మీ స్పందనా 'క్రైస్తవనాడు'కు తెలపండి.. ప్రచురించగలం! బాప్టిస్ట్ సంఘాల్లో పెద్దలమధ్య విబేధాలకు ఆధిపత్య ధోరణులే కారణమని అనేకచోట్ల ఆ యా సంఘాల విశ్వాసులే బహిరంగ చర్చలు జరుపుతున్నారనీ వింటున్నాం. ఈ జాఢ్యం కేవలం ఏదో ఓ జిల్లాకే పరిమితమవక ఇతర జిల్లాలకు పాకుతూనే ఉంది. అందు విశాఖజిల్లా, తూ॥గో॥జిల్లా, ప॥గో॥జిల్లాలతోబాటు మరికొన్ని జిల్లాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోనే గాక తెలంగాణలోనున్న సంఘాలూ వివాదాలకు అతీతం కాదని తెలుస్తోంది. ఇటువంటి వివాదాలవల్ల సంఘాలకు మేలు జరగడం మాట అటుంచి, కీడు మాత్రం తప్పక జరుగుతుందన్నది వాక్యంలో పట్టున్నవారేగాక ..అనుభవంగల సంఘపెద్దల మాట, హితవు కూడాను! హితోక్తులు వినుట శ్రేయస్కరం!!

**వీటన్నిటిపై మేనెల 16-31 'క్రైస్తవనాడు' పేపరునుంచి ధారావాహికగా అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇందుకు సంబంధించి మీకు తెలిసిన విషయాలేమైనా ఉంటే సంఘాలకు మేలు జరిగేట్లు తప్పనిసరిగా మాకు తెలపాలనీ కోరుతున్నాం - బ్రదర్ వైకెయార్ (హోలీ బైబ్లిసిస్ట్).**

# రెవ.గొంపాన స్టీవెన్ పీటర్ కుమార్తె వివాహం!





రెవ.స్టీవెన్ పీటర్

**ఉక్కునగరం, విశాఖ :** విశాఖలో గొంపాన కుటుంబం పితరుల తరం నుంచీ ప్రభువును నమ్ముకున్నవారు. తరం నుంచి తరం లోకాన అభివృద్ధి చెందుతూ సేవకూ సహకరిస్తుంటారు. అటువంటి కుటుంబంలో ప్రస్తుత తరంలోనున్న గొంపాన జాన్ పీటర్, మేత్యూపీటర్, స్టీవెన్ పీటర్‌లు విశాఖలో.. మరి ముఖ్యంగా బాప్టిస్టుల్లో పేరెన్నికగన్నారు. రెవ.జాన్ పీటర్ సిబిసియన్‌సిలో ప్రముఖ పాత్ర వహించగా, రెవ.మేత్యూపీటర్ విశాఖ కల్వరి బాప్టిస్ట్ చర్చ్‌లో ముఖ్యులు మరియు సంఘ కార్యవర్గంలోనూ ప్రసిద్ధులుగా నుండగా, రెవ.స్టీవెన్ పీటర్ సంఘ కాపరిగా బాప్టిస్ట్ సంఘాల్లో సేవలందించి, ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోనున్న 'క్రైస్ట్ ది సేవియర్ చర్చ్' సంఘ కాపరిగా పనిచేస్తున్నారు. ఇదీ టూకీగా ప్రస్తుత తరంలోనున్న గొంపాన కుటుంబ నేపథ్యం.




నూతన వధూవరులకు కేక్ తినిపిస్తున్న రెవ.మేత్యూపీటర్

అటువంటి గొంపాన వారింట పెళ్లంటే.. విశాఖలోనున్న అత్యధికులు పాల్గొనే వేడుకనే భావిస్తారు. రెవ.స్టీవెన్ పీటర్ పరిచయస్తులందరికీ పేరుపేరునా గుర్తుచేసుకొంటూ ఆహ్వానం పలికారు. అందుకు నిదర్శనంగా ..ప్రముఖులు రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను దీవించారు. అలా దీవించినవారిలో బిషప్ ఎం.ఎ.పాల్, కల్వరి సంఘ అధ్యక్షులు రెవ.పి.ప్రసాద్, రెవ.నారాయణరావు మరియు మిగతా పెద్దలు, వైయంసిఎలో జాతీయ అధ్యక్షునిగా సేవలందించిన రోలాండ్ విలియమ్స్, సిబిసియన్‌సి ఛైర్మన్ టిడియస్ కుమార్, షాలేము ఇశ్రాయేలు (జీవజలములు), రెవ.డా.సుధాకర్ కుటుంబం (హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్), రెవ. విన్సెంట్ జకర్యా, రెవ.మామిడి జాన్‌పాల్ తదితరులున్నారు.

ఈ కార్యక్రమంలో సంగీత సహకారమందించారు రెవ.ఆకుమర్తి డానియేల్, 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు, మంగమ్మ దంపతులూ పాల్గొని వధూవరులను గూర్చి ప్రార్థించారు. వివాహం బెంగళూర్‌లో జరిగింది. రిసెప్షన్‌కు స్థానిక క్రైస్ట్ ది సేవియర్ చర్చ్ వేదికైంది.

(మొదటి పేజీ తరువాయి )




లేఖనాలను గ్రహించే క్రైస్తవులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి పోతారన్నది నిర్వివాదాంశం. ఎందుకంటే క్రైస్తవుల్లో అనేకులు లేఖన మర్మాలు అర్థంకానివారిగానే ఉండుట చూడగలం. దానిక్కారణం... మూస బోధలే! ఆయా బోధకులకు అలవాటు పడి లేఖనాలను సంపూర్ణంగా గ్రహించేందుకు వారు లేఖనాలను పరిశోధించక పోవుటయే! అందుకు తగిన వివరణ ఈ శీర్షికకు అంతగా అవసరం లేదని భావిస్తూ 'దేవుని గొర్రెపిల్ల'ను గూర్చి తెలుసుకుంటూ ముందుకు సాగుదామా మరి!

పరిశుద్ధగ్రంథం మన ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్ని పైన మీరు చదివారు. దేవునికి గొర్రె పిల్ల అవసరమా? లేక దేవునికి గొర్రెపిల్ల ఉందా? ఉంటే ఎందుకుంది? దాంతో దేవుడేమి చేయదలచుకున్నారు? యిత్యాది ప్రశ్నలనేకం ఉదయించక మానవు. ఆయా ప్రశ్నలకు సమాధానము పరిశుద్ధగ్రంథం ప్రకారం తెల్సుకొంటుంటే... మానవులను తమ పాపాలనుండి విముక్తుల్ని చేయుటకు, వారి మరణాంతరం తనయొద్దకు వారిని తిరిగి చేర్చుకొనుటకు దేవుడింత ప్రణాళికను ఏర్పరచారాయని ఆశ్చర్యపోవుట ఖాయం. అందువల్ల అది తెలుసుకున్న వారెవరైనా హృదయ పూర్వకంగా దేవునికి చేతులు జోడించక మానరు.

క్రీస్తుకు పూర్వము దేవుడు ఏర్పరచుకొన్న జనాంగం ఇశ్రాయేలీయులు. వారిలో ప్రవక్తలనేర్పరిచి వారిద్వారా కొన్ని విధులను కట్టడలను ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చారని పరిశుద్ధగ్రంథం చెబుతుంది. అందులో భాగమే బలి ఇచ్చుటన్నది. నిజంగా దేవుడు బలికోర్తాడా? అంటే కోరలేదనే చెప్పాలి. కాని మనుష్యుల కొరకు అనగా వారి పాపాలను పరిహరించుట కొరకు వారిచే ఆచరింపజేయుటకు ప్రవక్తలచే చెప్పబడిందే బలి. అది భవిష్యత్తులో ఏర్పాటు చేసి అమలుపర్చనైయున్న క్రీస్తు శిలువ మరణానికి సాదృశ్యం! అందువలనే యేసుక్రీస్తును గూర్చి పరిశుద్ధగ్రంథంలో 'దేవుని గొర్రిపిల్ల' అని వ్రాయబడింది. దేవుడు మనుష్యుల పాప ప్రాయశ్చిత్తార్థం ఏర్పాటు చేసుకొన్న బలిపశువే యేసు. అనగా 'దేవుని గొర్రెపిల్ల' యేసు అని లేఖనాలు చెప్పుటను 'గ్రహించుట' చాలా అవసరం. దేవుడు తన బిడ్డలమైన మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు మనపై తన కృపను వెల్లడి చేసేందుకు ఏర్పరిచిందే యేసు శిలువ మరణం. మనల్ని శిక్షించి మన పాపాల్ని యేసు మీద వేసి ఆయన్ని శిలువ కప్పగించెనని లేఖనాలు బయల్పరుస్తున్నాయి. తద్వారా మన హృదయాలు ఎంతో సంతోషిస్తూ దేవుని ప్రతిదినం మహిమపరచ బద్ధులమైయున్నాము. మన నిమిత్తం అంతటి శిక్షను భరించుటకు యేసు తన్నుతాను శిలువకు అప్పగించుకొన్న విధానమూ ఎంతో కీర్తించదగినదిగా, స్తోత్రార్హమైనదిగా ఉన్నది. అందుకు తండ్రియైన దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రములు. ఎందుకు దేవునికి, యేసుకీ మనపై అంత ప్రేమ? అని ఎవరైనా ఆలోచిస్తే... దేవుడు యేసుకే గాక మనందరికీ కూడా తండ్రియైన దేవుడు. కాబట్టి దైవాంశతో మానవునిగా లోకాన జన్మించి మనవలే శ్రమ పడిన యేసు దైవమానవుడు. మనకోసం ఎవరైనా ఏదైనా త్యాగం చేయగలరేమోగాని తమ ప్రాణాన్ని ధారబోయలేరన్నది ఎంతైనా నమ్మదగింది! అందుకు భిన్నంగా యేసు తన సహోదరులమైన మనకోసం తన ప్రాణం పెట్టారు.ఆయన తన శిష్యులకూ అదే వరవడి నేర్పారు.

ఆ శిష్యులు కూడా తమ బ్రతుకు కాలంలో దేవుడు తమచే వ్రాయించిన రచనల్లో అదే వ్రాసారు. తమ బ్రతుకుల్లో అదే చేసి చూపారు. ఆయా రచనల సంకలనంతో సంపూర్ణమైన దైవ గ్రంథంగా పరిశుద్ధగ్రంథం ప్రతీ క్రైస్తవ కుటుంబాలచే కొనియాడ బడుతుంది. కోట్లాదిమంది క్రైస్తవులచే పరిశుద్ధగ్రంథం ప్రతిదినం బోధించ బడుతుంది. ప్రపంచంలో అత్యధికంగా ముద్రించ బడుతుంది. అత్యధికంగా అమ్మబడుతున్న పుస్తకాల్లో అగ్రతాంబూలం అందుకొంటుంది. ఇది నిత్యసత్యం. విశ్వవ్యాప్తంగా ఎందరో కక్షచేత, మిషచేత కూడా పరిశుద్ధగ్రంథంను చదువుతున్నారు. ఏదైతేనేం అట్టివారి చేత కూడా చదివింపజేసుకుంటూ వారిచే తనకు వ్యతిరేకంగా అనేక పుస్తకాలను వ్రాయించుకుంటున్న పరిశుద్ధగ్రంథం గొప్పతనాన్ని ఏమని వర్ణించగలం, ఎంతని వర్ణించగలం. అందుకు 'దేవునికి స్తోత్రము'. అట్టి గొప్పగ్రంథము పరిశుద్ధగ్రంథంను కలిగియుండుట, తద్వారా దేవుని ఎరుగుట, క్రైస్తవులకున్న గొప్ప భాగ్యమనుట ఎంతమాత్రమూ అతిశయోక్తి కాదు. అట్టి గ్రంథాన్ని ధ్యానిస్తూ తామెరిగింది ఎరుగని అనేకులకు రాతల ద్వారా నోటిద్వారా బోధిస్తున్న క్రైస్తవులెంత ధన్యులో గదా! పరిశుద్ధగ్రంథంలోనున్న గొప్ప సంగతేంటంటే ఎవర్నీ మతం మారమని చెప్పదు. మతం మార్చేవారిని, మారినవారిని కూడా ద్వేషిస్తుంది. నరకాగ్నికి అట్టివారు పాత్రులంటుంది.

'దేవుని గొర్రెపిల్ల' అని పరిశుద్ధగ్రంథంలో చెప్పబడిన యేసుక్రీస్తుని గూర్చి కొన్ని లేఖన భాగాలను వరుసగా చదవండి.. గ్రహించండి. మీకు సమ్మతమైతే అనేకులకు తెలియపర్చండి. ఏ సందేహమైనా ఉంటే తప్పక సంప్రదించండి. 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్నిపైన మీరు చదివారు. ఆ గొర్రెపిల్ల ఎలాంటి కార్యం మన కొరకు చేయనైయుందో కూడా ఆ లేఖన భాగంలోనే చూచారు. ఇక మన పాపాల్ని తానే విధంగా తీసివేసి మనల్ని పరిశుద్ధులుగా మార్చి దేవుని ఎదుట నిలబెడుతుందో కూడా లేఖనాలను బట్టియే గ్రహించుదాం.

యేసుక్రీస్తు శిలువ వేయబడకముందు నాటి పాలకుల ఎదుటకు తేబడ్డారు. అప్పటికే ఆయనెంతో ప్రసిద్ధి చెందిన వారైనా తనను గూర్చి పూర్వమే వ్రాయబడిన లేఖనాన్ని నెరవేర్చుటకు మౌనంగా ఉన్నారు. క్రీస్తు పుట్టుకకు సుమారు 750 సంవత్సరాలకు పూర్వమే యెషయా అను ప్రవక్తచే దేవుడు పలికించిన లేఖనం చదవండి.

**అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరవలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొర్రెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరవలేదు.** ★

**అన్యాయపు తీర్పు నొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమును బట్టి మొత్తబడెను గదా. సజీవుల భూమిలోనుండి అతడు కొట్టివేయబడెను. అయినను అతని తరము వారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు?** ★

ప్రియమైన వారలారా! పై లేఖనం ఆసాంతం చదివారుగా! ఒక వ్యక్తిని గూర్చి అతడు పుట్టకపూర్వమే వ్రాయబడుట, పుట్టిన తర్వాత అతని జీవితంలో అవి నెరవేరుటన్నది కేవలం భూమిపై జీవించిన వారిలో ఒక యేసుక్రీస్తు వారి విషయంలోనే చూడగలం. ఇది మానవ చరిత్రలో ఓ అపూర్వ సంఘటన. పరిశీలిస్తూ పరిశోధిస్తున్న వారికెంతో ఆశ్చర్యం కల్గిస్తుందనటంలో అతిశయోక్తి ఏ మాత్రము లేదు. పైన లేఖనంలో చివర్లో వ్రాయబడినట్లు ఆలోచించువారు ఆ తరంలో ఎవరున్నారో లేదో తెలియదుగాని నేటి తరంలోనైనా యేసు చరిత్ర చదివి ఆలోచించువారు ఎందరుంటారు? అందరూ ఉండాలన్నదే మా ఆకాంక్ష. ఎందరివో చరిత్రలు వ్రాయబడ్డాయి. మరెందరివో రాస్తూనే ఉంటారు. వాటిలో ఎన్నో చదువుతూనే ఉంటున్నారు. ఆ విధంగానైనా మీరొక సారి యేసుని గూర్చి చదివి ఆలోచించాలని వేడుతున్నాం. ఆయనను గూర్చి వ్రాయబడినవి ఇలా ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని చదవాలని కోరుతున్నాను.

**నిశ్చయము అతడు అన్యాయమేమియు చేయలేదు. అతని నోట ఏ కపటమును లేదు. అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను.... అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థబలి చేయగా అతనికి సంతానము కలుగును.... యెహోవా (తండ్రియైన దేవుని) ఉద్దేశము అతనివలన సఫలమగును. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందును. నీతిమంతుడైన నా సేవకుడు (దేవుని సేవకుడైన యేసు) జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానముచేత అనేకులను నిర్దోషులుగా చేయును. ఏలయనగా మరణము నొందినట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను.... అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనము చేసెను.** ★

యేసుక్రీస్తుని గూర్చి, ఆయన మానవులయెడల చేసిన బలినిగూర్చి వ్రాసినవి ఎంతో ఆశ్చర్యంగాను ఆలోచించే విధంగాను కన్పడతాయి. పై లేఖనభాగంలో మరణము పొందునట్లు తన ప్రాణము ధారపోసెను అని వ్రాయబడింది. పరిశుద్ధగ్రంథంలో 'రక్తము దేహమునకు ప్రాణము' అని చెప్పబడింది. అందునుబట్టి యేసు తన ప్రాణం పెట్టారంటే తన రక్తం చిందించారని లేఖనాల్లోగల మర్మాన్ని ఎరగాలి. ఆయన 'గొర్రెపిల్ల' అని వర్ణింపబడుటను బట్టి పరిశుద్ధగ్రంథంలో అనేకులను గూర్చి కూడా గొర్రెలనే వ్రాయబడింది. మనతో సమానుడై మన కష్టసుఖాలనెరిగి, గొర్రెలమని వర్ణించబడిన మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయుటకు 'దేవుని గొర్రెపిల్ల'గా వచ్చిన యేసుక్రీస్తు చరిత్ర అత్యంత ప్రాముఖ్యమైనది. కాబట్టే చరిత్రనే (కాలాన్నే) తన పేరున క్రీస్తుపూర్వం, క్రీస్తుశకంగా విభజించుకున్నట్లు చూస్తున్నాం. అట్టి ధన్యత ఎందరికొస్తుంది. ఆలోచించండి! ఎవ్వరికీ రాదు!! శకపురుషునిగా ఒక్కర్నే కొలమానంగా తీసుకోగలం. అనేకుల్ని తీసుకొనుట అసాధ్యం?! ఎమంటారు.

**రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును.** ★

పరిశుద్ధగ్రంథంనందుగల పై లేఖనాన్ని యేసు తన శరీరమందు శిలువపై నెరవేర్చి సకలమానవులకొరకు ప్రాయశ్చిత్తం చేసారు. ఉచితంగా అనుగ్రహింపబడిన రక్షణను పొందకపోవుట న్యాయం కాదు.

**ఆయనే (యేసుక్రీస్తు) మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు** ★

**యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము.** ★

అందరూ రక్షణ పొందాలనుట 'దేవునికిష్టం'. అట్టి 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

# నేటకీ బోధకులు ఇస్తున్న వాగ్ధానములు వాక్యానుసారమా?

ప్రస్తుతం ప్రతీ ఒక్కరు ఎదుటి వారిని చూసి కొన్ని కొన్ని ఆచారములను అవలంబిస్తున్నారే తప్ప వారు చేసేది ఎంతవరకూ వాస్తవమో ఆలోచించక పోవటం విచారకరం. అలాగే క్రైస్తవులు కూడా దేవుని నమ్మనివారు చేసే కార్యక్రమాలను అనుసరించే ఆరాధిస్తున్నారు. దానిలో భాగమే ఈ వాగ్ధానముల ఆచారము. అసలు వాగ్ధానము అంటే ఏమిటో తెలియాలి. వాగ్ధానము అనగా ఒడంబడిక, ప్రమాణం,మాట ఇవ్వటం, ఒప్పుకోలు ఇలా చాలా రకాల అర్థాలు ఉన్నాయి. దేవుడు అనాది కాలం నుండి మానవులకు అనేక విధాలుగా వాగ్ధానములు చేస్తూ వచ్చాడు. మొదటిగా ఆదాము, అవ్వలను ఏదేను తోటను,భూమిని ఏలమన్నాడు వారి అవిధేయత వలన వాగ్ధానం చేసిన దేవుడు వారిని ఆ తోటనుండి తరిమేసాడు. ఇశ్రాయేలీయులు కాలంలో కొన్ని కట్టడలు పెట్టి ఒడంబడికలు చేసుకుని మిమ్మల్ని కనాను దేశం తీసుకెళ్తానన్నాడు అప్పుడు కూడా వారి మూర్ఖత్వంను బట్టి మృత్యువాత పడ్డారు. ఇలా ఆలోచిస్తే మనమందరం వాగ్ధానాల మీద ఆధారపడే వ్యక్తులు –అబ్రహం, ఇస్సాకు, యాకోబు, ఇంకా పితరులను దీవించిన దేవా నన్ను కూడా ఆశీర్వదించుము అంటామే తప్ప వారికి ఇచ్చిన శాపాలను ఇమ్మని అడుగుతారా ? దేవుని కొరకు బ్రతికి చనిపోయిన భక్తులుకు వాగ్ధానాలతో పాటు వాతలు కూడా పెట్టాడు.తప్పు చేసిన వారిని,మాట వినని వారిని సైతం వదలేదు గదా?


బ్రదర్ యం.రాము
క్రీస్తు సంఘము - క్రైస్ట్ గాస్పల్ టీం
తుని

అయినా వాగ్ధానములు అనేవి సంవత్సరమునకు ఒకసారి మొదటి నెలలో తీసుకోమ్మని గాని,ఇవ్వమని గాని దేవుడు ఎక్కడైనా చెప్పాడా?అంటే దేవునితో సహవాసం అనేది ఏడాదికి ఒక్కసారి అన్నమాట.దేవుని మాటలు,దేవుని యొక్క కాపుదల ఏడాదికి ఒక్కసారి ఉండాలా? జీవితకాలం ఉండాలా? అలాగైతే మనము వాగ్ధనములను ప్రతీరోజూ తీసుకోవాలి, ప్రతీరోజూ ఇవ్వాలి కదండీ. ఇకపోతే ఈనాడు మన చుట్టూ జరుగుతున్న, ఇస్తున్న వాగ్ధానములు ఎంత వరకు నెరవేరుతున్నాయి. ఈనాడు ఇచ్చే వాగ్ధానాలలో అన్నీ ఆశీర్వదములే తప్ప దేవుని గద్దింపు మాటలుగాని, భయపెట్టె వాక్యాలుగాని ఉండవు. ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు దేవుడు కేవలం ఆశీర్వదవచనములనే వ్రాయించాడా? ఆలోచించండి. ఎప్పుడైనా, ఎవరికైనా 'నరకమున వారి(పాపం చేసిన)పురుగు చావదు, అగ్ని ఆరదు 'ఇలాంటి వాక్యాలు వస్తాయా? ఇస్తారా? (అందరికి ఒక్కటే వాగ్ధానము–నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించు.)

ప్రియ సోదరులారా,మిమ్మల్ని విమర్శించాలనో, బాధపెట్టాలనో కోదండీ వాక్యం దగ్గర మనమందరం మోకరించాలి,ఒకర్ని ఒకరు గౌరవించుకుంటూ దేవుని ప్రేమను మన క్రైస్తవులతో పాటు,దేవుని నమ్మని వారిని కూడా పరలోకంకు తీసుకుని వెళదాం. ఈ పత్రిక చదివిన తర్వాత నన్ను అపార్థం చేసుకుంటారో దేవుని వాక్యంను గౌరవవించి అర్థంచేసుకుంటారో నిర్ణయం మీదే. (రోమా 2:11,24, 1పేతురు4:1,16, ప్రకటన 22:18, 1కొరింథీ11:1,గలత5:14 ఇంకా మరెన్నో...)


2018 ఏప్రిల్ 16-30

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

## క్రీస్తు... క్రైస్తవనాడు బోధ

యేసుక్రీస్తు బోధే.. ఆయన శిష్యులైన నాటి అపొస్తలుల బోధ. నేడు 'క్రైస్తవనాడు' బోధ అదే ఒరవడిని కొనసాగిస్తోంది. పరిశుద్ధ గ్రంథంలో ఉన్నదున్నట్లు చెబితే అనేకమంది బోధకులు, వారి అనుసరులు సహించలేరు. అందుక్కారణం వారిప్పటికే ఆ యా అంశాలను 'తమిష్టానుసారం' విశ్వాసులకు చెప్పేశారు. తమ వెంటే ఉన్న మరి కొందరి బుర్రల్లోకి దాన్నే ఎక్కించేశారు. విశ్వాసులైనా సత్యం వైపు ఓ నాడు మరలొచ్చేమోగాని ఆ బోధకులు, వారి అనుచరులు మాత్రం ఆ యా బోధల్ని వీడరు. వారికి వీరాభిమానులై అది దుర్భోధని గ్రహిస్తున్నా మారరు. వాక్యం యెడల అనగా దేవుని యెడల భయభక్తులు లేకుండుటే అందుకు మరో కారణం. అట్టివారు యేసుని ఎవరేమన్నా, పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడినవి అసంబద్ధాలన్నా పట్టించుకోరుగాని, వారిని దుర్భోధలతో పెంచుతున్న వారినేమాత్రం అన్నా ఊరుకోరు. వారికి యేసుకంటే ఆ దుర్భోధకులే ఎక్కువ.ఇలాంటివారు తెలుగు రాష్ట్రాల్లో కోకొల్లలు. ఈ దుర్భోధలు క్రైస్తవ సమాజాన్ని గలిబిలి చేస్తున్న రోజుల్లో.. దేవుని ప్రణాళికలో ఓ భాగమై మీ ముందు కొచ్చిందే 'క్రైస్తవనాడు'. దుర్భోధకులెంతటి వారైనా 'క్రైస్తవనాడు' విడిచిపెట్టట్లేదు. సత్యము అంటే ఏంటో నిరూపిస్తూ ఇప్పటికెందరో దుర్భోధకుల ఆటకట్టించింది.. కట్టిస్తూనే ఉంటుంది. అందెట్టి సందేహం లేదు. క్రీస్తు బోధే మనకు నరలోకంలో శాంతి సమాధానాలిస్తుంది. తుదకు 'పరలోకం' చేరుస్తుంది. అందుకే ఎవరిష్టపడినా.. పడకున్నా మేం చెప్పేది పరిశుద్ధ గ్రంథం బోధే. మా కోసం ఆస్తులు కూర్చుకునే ఏ మంత్ర తంత్ర గారడీ విద్యలను ప్రదర్శించే బోధ చేయము.. ఎవరికీ నేర్పము. ఈ లోకాన్ని ఏక్షణాన్నైనా వీడి దేవుని చెంతకు వెళ్లాలన్నది ఎరిగి, ఆ ఆశతో ఈ లోకాన జీవన విధానములో భయభక్తులు కలిగి జీవిస్తున్నవారము. అందువల్లే మోసపు మాటలు..చేష్ట చేస్తూ ఆస్తులకై వెంపర్లాడము. ఎకరాలకు ఎకరాలు కొనేందుకు సాహసించలేము. ఏ మొచ్చినా.. ఏమున్నా అదంతా అపొస్తులులు చూపిన మాదిరిలోనే.. 'క్రైస్తవనాడు' మరింత విస్తరించేందుకు మరియు 'అక్కర'గల వారికి సహకరించేందుకే వాడతాం. ఇకపై సోషల్ సైట్లలోను, టివి చానల్లలోను దేవుని ఘనమైన మాటల్లోగల భావాన్ని మీరు ప్రత్యక్షంగా చూడగలరు. అందుకోసం మీ మీ కుటుంబ ప్రార్థనల్లో 'క్రైస్తవనాడు' పరిచర్యలను గుర్తుచేసుకోగలరన్నది నా కోరిక. ప్రార్థిస్తారని ఆశిస్తూ...!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C*** **: 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!


రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## నిత్యం విజయం సాధించాలంటే..?

దేవుడు చేసిన ఈ సృష్టిలో మనిషి అతి ప్రాముఖ్యమైనవాడు. పరిమాణంలో మనిషికన్నా గొప్పవి ఈ భూమ్మీదున్నా వాటిని మనిషే శాసిస్తున్నాడు. మనిషే ఓ అద్భుతం. తనకు అనుగుణంగా లోకాన్ని, లోకంలో ఉన్న ప్రతీ వస్తువును మార్చుకొనే మేదస్సు మనిషికే సొంతం. దేనికైనా ఎదురెళ్ళే ధైర్యం మనిషి నైజం. జరగదు అనే పనిని ఏనాటికైనా జరిగించి చూపించే నేర్పరి కూడా మనిషే. ఇలా అనేక రకాలుగా ఇంకా ఇంకా వర్ణించుకుంటూ వెళ్లేకంటే.. 'దేవునికి ప్రతిరూపమే మనిషి' అని చెప్పుటే సుళువు. ఎందుకంటే దేవుని వర్ణింపనెంత అశక్యమో మనిషిని గూర్చి వర్ణించడం కూడా అంత అశక్యమే! మనిషి జీవనంలో రోజుకో మార్పు, క్రొత్త క్రొత్త ప్రయోగాలు, అభివృద్ధికి పరుగులు అలా అలా నిత్యనూతనత్వంవైపు మనిషి పయనం సాగుతూనే ఉంటుంది. అందుకు నాందిగా ప్రతిక్షణం మనిషిలో అనేక ఆలోచనలు రూపుదిద్దుకుంటూనే ఉంటాయి. మనిషి ఎవరో మనిషికున్న శక్తేంటో ఎరిగిన దేవుడు పరిశుద్ధ గ్రంథం ద్వారా మనిషికి సరైన నిర్వచనం ఇచ్చారు. అందుకు సాక్ష్యంగా 'మనిషి దేవునికి ప్రతిరూపం' అని పరిశుద్ధ గ్రంథంలో చూడగలం. దాన్ని కాదనగల ఆస్తికులెవరూ లేరు. మనిషి భూమి ఉపరితల, అంతర్భాగాల్లోనే గాక అంతరిక్షంలో ఉన్న వాటిపై మాత్రమే ప్రయోగాలు చెయ్యగలడు. మనిషి విజ్ఞానానికి పరిమితం ఉందని తెలుసు. మనిషి చేసే ప్రయోగాలకు ఆధారమైన ఈ సృష్టిని సృజించినవారు దేవుడు. గనుక మనిషి ఎంత ప్రసిద్ధి చెందినా అది దేవుని వలనేనన్నది మర్చిపోకూడదు. గాని అనేకమంది నేడు దేవునిని ప్రక్కన బెట్టి మనిషే గొప్పవాడని చెప్పుట ఎంతో బాధాకరం. అందుకే మనిషి చేసిన ప్రయోగాల్లో కొన్నే విజయం సాధిస్తున్నాయి. మరికొన్ని అపజయం పొందుతున్నాయి. ఎందుకంటే మనిషి గర్వంలో మునిగిపోతున్నాడు, ఇక అన్ని విషయాల్లో విజయాలు వరిస్తే మనిషిని పట్టలేం. అందుకే దేవుడు అప్పుడప్పుడు ఫలితాలను తారుమారు చేస్తుంటారు. అపజయం నుంచి పాఠాలు నేర్చుకొని మరింత నేర్పరి తనంతో జయం పొందాలన్నదే దేవుని కోరిక. అందుకే మనిషికీ అపజయాలు.

**ఆహా, దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు.** ★

ఎన్ని అపజయాలు వచ్చినా మనిషి ప్రయత్నం మాత్రం ఆపడు. ఎందుకంటే మనిషి దేవుని కుమారుడు కాబట్టి. దేవుని స్వాధీనంలో సృష్టి ఉన్నదని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. అలాగే మనిషి కూడా తన స్వాధీనంలో భూమినే కాదుగాని సమస్త సృష్టిని ఉంచుకోవాలన్న ఆకాంక్ష కలిగినవాడిగా ఉన్నాడు. అదే ఓనాటికి మనిషి విజయ కారణం కాగలదు. విజయానికి సుళువైన మార్గం...

**ముందుగా ఆయనకిచ్చి, ప్రతిఫలము పొందగలవాడెవడు?** ★

చూచారుగా దేవునికి ముందుగా ఇచ్చి ప్రతిఫలము పొందాలంటోంది పరిశుద్ధ గ్రంథం. దాన్ని మనిషి మరిచిపోవుట ఆనవాయితీగా మారిపోయింది. అందుకే మనిషికి అపజయాలు ఎదురౌతున్నాయి. అందువల్ల మనం ఎప్పుడైనా ఏ పనైనా చేసినప్పుడు ముందుగా దేవునికి అప్పగించాలి. అప్పుడు ఆ పని సఫలమే గాని విఫలం కాదు. అలాగే ఆ పని సఫలం కాగానే దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఆ ఘనతను ఆయనకే ఆపాదించాలి. అలా మనం చేస్తే తద్వారా ఆయనే మనకు సరైన ఘనత మహిమను ఇస్తారన్నది పరిశుద్ధ గ్రంథంలో గల దేవుని మనస్సెరిగినవారి హితబోధ.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

**రచయిత గురించి..!**

డా.నిరీక్షణ కె.కంచర్ల హైందవ కుటుంబములో జన్మించి, ప్రభు క్రీస్తు దర్శనభాగ్యమొంది గత 28 సంవత్సరాలుగా దేవుని సేవలో ఉన్నారు. సంఘ కాపరిగా, బైబిలు ఉపాధ్యాయులుగా, సువార్తికులుగా, గీత రచయిత మరియు పద్యగాయకునిగా దేవుని సేవలందిస్తూ, టి.వి., రేడియో మరియు రచనల ద్వారా దైవసేవలందిస్తున్నారు.

స్వదేశంలోనూ, విదేశాలలో దేశీయ విద్యతోబాటు పలు వేదాంత విద్యలను అభ్యసించి ప్రజా చైతన్య సేవలో కొనసాగుతున్నారు. బైబిలు ఉపాధ్యాయులుగా గత 28 సంవత్సరాలలో వేలమంది యువతీ యువకులకు తర్ఫీదు చేసారు. వారిలో అనేకులు సంఘ నిర్మాతలుగా, సువార్తికులుగా, ఉపదేశకులుగా దేశ విదేశాలలో సేవలందిస్తున్నారు.

వీరికి తబిత గుళ్ళపల్లి గారితో వివాహమై రూత్ హర్షిత మరియు గీత్ హర్మిత కుమార్తెలతో కుటుంబమును, సేవను కొనసాగిస్తున్నారు. వీరి సతీమణి తబిత మరనాత చిల్డ్రన్ హోమ్ డైరెక్టరుగా సేవలందిస్తు సంఘ సేవలలో సహకరిస్తున్నారు.

## ఆధ్యాత్మిక విజ్ఞాన ధారావాహిక - 4

# అభ్యర్థన - ఆచరణ - ఆశీర్వాదము

### ఆయన మీతో చెప్పునది చేయుడి



**Dr. Nireekshana K. Kancharla**
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : **Maranatha Theological Seminary**
Hyderabad

భావుకశ్రేష్ఠులైన పాఠకమహాశయులకు ప్రభువు నామమున శుభములు!

దేవుని మాట విని, ఆయన చెప్పినదానిని ఆచరిస్తే, అశేష శుభాలు, విశేష ఆధిపత్యాలు సంప్రాప్తమౌతాయనే ప్రత్యేకాంశాలను మనం పరిశీలన చేస్తున్నాం. ఈ సంచికలో కానక, కన్నకుమారుని బలియాగముగా అర్పించే ఒక తండ్రి విశ్వాస సాహసాలు, నూత్న యౌవనంలో, తండ్రికి ఎదురాడకుండ, ప్రాణత్యాగం చేయటానికి వెనుకాడని ఒక కుమారుని విధేయ, సాత్విక సాహసాలను గూర్చి ముచ్చటించుకుందాం!

అది సాయం సంధ్యాసమయం! ఆ సమయంలో పగటిపూట పనులన్నీ ముగించుకొని, భోజనానంతరం విశ్రాంతి తీసుకుంటున్నారు అబ్రాహాము కుటుంబ సభ్యులు (ఆదికాండం 21:33). సృష్టిసమస్త నిశ్శబ్ద నిర్వికార నిశీధిలో మునిగిపోయింది!

దైవం, అబ్రాహాము శారాలపట్ల జరిగించిన అత్యద్భుతం ముసలితనంలో వారికి ఇస్సాకును వరపుత్రునిగా బహూకరించటం! ఆ అద్భుతం 25 సంవత్సరాలుగా ఎదురుచూచి పొందిన విశ్వాస ఫలం! కన్నకుమారుడు, కనువిందుచేస్తూ దినదిన ప్రవర్ధమానుడై, సద్గుణ సంపన్నుడుగా, దైవభక్తి పరాయణుడుగా, తల్లిదండ్రుల మాట జవదాటని వినయభూషణుడుగా, కన్నవారి ఆశలు సాకారమై, కనులముందు కదలాడుతున్నట్లుగా వర్ధిల్లుతున్నాడు. ఆ రాత్రి దేవుడు అబ్రాహామును పిలిచాడు! "ఆయన అబ్రాహామా! అని పిలువగా, అతడు చిత్తము ప్రభువా అనెను. అప్పుడాయన నీకు ఒక్కడైయున్న కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసుకొని, మోరియా దేశమునకు వెళ్ళి, అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో, ఒకదానిమీద దహనబలిగా అతనినర్పించుమని చెప్పెను" (ఆదికాండం 22:12).

ఆయుధాన్ని (కత్తిని) ఆకురాతిమీద బలంగా రాపిడిచేస్తేనేగాని, అనగా తోమితేనేగాని, దానికి పదునురాదు. వజ్రాన్ని ఒరిపిడిరాతిమీద బలంగా రాస్తేనేగాని, అనగా సానపెడితేనేగాని, దానికి కాంతిరాదు. అలాగే విశ్వాసిని ప్రతికూల పరిస్థితులతో రాపిడిపెట్టి, ఆ దేవునివైపు చూసేటట్లు చేస్తేనేగాని, అతని విశ్వాసం నిగ్గుతేలదు. ఎంతోకాలం దేవుని వాగ్ధానాలు క్రియా రూపాలుగా మారేవరకు వేచియుండగా, తన నూరవయేట అబ్రాహామునకు ఇస్సాకు జన్మించాడు. ఇది సంభ్రమాశ్చర్యాలు కలిగించే సంఘటన! ఇంతవరకు విశ్వాసం విజయకేతనాన్ని ఎగురవేస్తూనేఉంది! ఇప్పుడు ఇస్సాకు పెద్దవాడైన తరువాత, దేవుడు - నీకు ఒక్కగానొక్కడైన నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును మోరియా దేశంలో నేను చూపింపబోయే పర్వతం మీద, దహనబలిగా అర్పించమని ఆనతిచ్చాడు. ఈ మోరియా ప్రాంతం ప్రస్తుత పురాతన యెరూషలేములో ఉంది. దక్షిణ ఇశ్రాయేలులోని బెయేర్షబా (నేటికి అదే పేరుతో పిలువడుతుంది) నుండి మోరియా దేశము (ప్రస్తుత పురాతన యెరూషలేము)లో, దైవ నిర్దేశిత ప్రాంతము సుమారు 50 మైళ్ళ దూరంలో ఉంది. తండ్రి, తనయులు, పనివారు అక్కడికి చేరంకోవటానికి మూడురోజులు పట్టింది (ఆదికాండం 22:4). ఇక్కడ గమనార్హమైనది అబ్రాహాము విధేయత! దేవుడు ఎక్కడ, ఏవిధంగా, ఆ అర్పణ అర్పించమన్నాడో, ఖచ్చితంగా అక్కడే నెరవేర్చటానికి అబ్రహాము నిర్ణయించుకున్నాడు. మనలో కొందరు దేవుడు చెప్పినట్లుగా చేసినా, చెప్పిన స్థలంలో, చెప్పినట్లుగా చేయనందున, పూర్తి ఫలితాలు చూడలేకపోతున్నారేమో! అర్థంలేని ఆధ్యాత్మికతను ప్రదర్శించుటకంటే, విశ్వాస విషయాలతో దేవుడు చెప్పినవాటిని చెప్పినట్లుగా సమయపాలనతో జరిగిస్తే, సత్ఫలితాలు తథ్యం! ఈ దైవాజ్ఞ మబ్బులేని పిడుగుగా సముద్రగర్భంలో నావిర్భవించిన బడబానలంగా, ఈనాటి సగటు విశ్వాసులకు భయాందోళనలు కలిగింపవచ్చు! అయితే అబ్రాహాము మాత్రం దేవుడు తెలియజేసిన విషయాన్ని విని, చింతించినట్లు గాని, నిరాకరించినట్లుగాని, కనీసం ఎదురు మాట్లాడినట్లుగాని కనిపించదు. దేవునియాజ్ఞను శిరసావహించి, మారుపలక్కుండా, తన యేకైక కుమారుని ఆయనకర్పించటానికి, యెప్పుడు తెల్లవారుతుందా అని యెదురుచూచిన మహాభక్తాగ్రేసరుడు అబ్రహాము! అది మన ఊహలకందనంతటి కష్టతరము. అయినా దేవుని ఆజ్ఞను, ఆయన అభిప్రాయాన్ని నెరవేర్చటం అబ్రాహామునకు అత్యంత ప్రీతిపాత్రం! అదే అతనిని ఒక్క దైవాజ్ఞతో తాను పుట్టిపెరిగిన ఊరినుండి బయటకు రప్పించింది! అందుకే అబ్రాహాము విశ్వాసులకు జనకుడనిపించుకున్నాడు! భక్తశిఖామణియైన యోబు మనోభావాలకు అద్దం పడుతున్నది అబ్రాహాము సద్వర్తన! "ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచితిరుగలేదు. ఆయన నోటిమాటలను నా స్వాభిప్రాయముకంటే ఎక్కువగా ఎంచితిని" (యోబు 23:12).

అబ్రాహాము దైవాజ్ఞకు బదులాడలేదు గనుక అతడు మాటలురానివాడని, దేవుని యెదుట నిలిచి మాటలాడలేనివాడని, విషయవిశ్లేషణ సొదొమ, గొమొఱ్ఱాల వినాశన విషయంలో అబ్రాహాము దేవునితో - "దుష్టులతో కూడ నీతిమంతులను నాశనము చేయుదువా? ఆ పట్టణములో ఒకవేళ ఏబదిమంది నీతిమంతులుండిన యెడల, దానిలోనున్న ఏబదిమంది నీతిమంతుల నిమిత్తము, ఆ స్థలమును నాశనము చేయక, కాయుదువా? (ఆదికాండం 18:23,24) అని సంభాషణ ప్రారంభించి, 45,40,30,20, చివరకు 10 మంది మాత్రమే నీతిమంతులున్నచో, ఆ పట్టణమును నాశనము చేయక, రక్షింతువాయని దేవుని ప్రశ్నించి, సమాధానాలు పొందిన చతురవచోనిధి అబ్రాహాము! ఒకవేళ తన సోదరుడు అచ్చట కాపురముండటంచేత, అంత నిర్భయంగా, నిజాయితీగా ప్రశ్నించినాడనుకోవటానికి వీల్లేదు. ఎందుకంటే, అతి తక్కువ సంఖ్యగల నీతిమంతుల నిమిత్తం, ఆ పట్టణాన్నంతా రక్షించాలనేదే అబ్రాహాము విన్నపం. మరి యింతటి వాగ్మియైన అబ్రాహాము, తనకు లేకలేక పుట్టిన ఒక్కగానొక్క కుమారుని, దహనబలిగా అర్పించమంటే, వినయంగా దైవాజ్ఞను పాటించాడే తప్ప ఎందుకు అభ్యర్థించలేదు? విశ్వాసానికి మూలమైన దేవుని అపారశక్తిసామర్థ్యాలను యెరిగినవాడు గనుక! దేవుని ఆజ్ఞలను అనుసరించటానికి, ఆయన చెప్పినదానిని చేయటానికి అనునిత్యం వేగిరపడేవాడు గనుక! అంతేగాని అబ్రాహాము ఏ విషయంలోను బలహీనుడు కాడు. కీర్తనాకారుని అనుభవముపై అబ్రాహాము వ్యవహరించటం ఆశ్చర్యం! "నీ ఆజ్ఞలను అనుసరించుటకు నేను జాగుచేయక త్వరపడితిని" (కీర్తనలు 119:60).

ఈ రోజులలో మనం దేవుని నుండి అలవిమాలిన వరాలను కోరుకుంటాము. ఆయన ఆజ్ఞలను, ఆయన చెప్పిన మాటలను చేయటానికి మాత్రం వెనుకంజ వేస్తాము. మనోవాక్కాయకర్మలను ఆయనకర్పించమంటే, మాట్లాడడము. సమయానికి ఆరాధనకు రమ్మంటే బద్ధకిస్తాము! దైవకార్యాన్ని చేయటానికి మీనమేషాలు లెక్కబెడతామేగాని, ముందుకురాము. ఒకవేళ ఆయన మాటను నెరవేర్చినా.., అందులో మనకు లాభముంటే అది దైవచిత్తమని, చాటించిమరీ నెరవేరుస్తాము. ఏమైనా నష్టం వాటిల్లేదైతే, అది దైవచిత్తం కాదని వదలివేస్తాము. గోడమీద పిల్లివాటంగా మనం దేవునిపట్ల ప్రవర్తిస్తామేగాని, పరిపూర్ణ విశ్వాసంతో ప్రవర్తింపబోమని మాత్రం చెప్పవచ్చు! అయితే దేవుని చిత్తాన్ని నెరవేర్చేవారు లేరా.. అని ప్రశ్నిస్తే, ఉన్నారనేదే సమాధానం! అయితే వారు చాలా కొద్దిమంది మాత్రమే!

తెల్లవారింది! ఉదయాద్రిని భానుబింబం వేయికిరణాలతో విజృంభిస్తుంది. బాలభాస్కరుడు ఛండభాస్కరుడవుతున్నాడు. అబ్రాహాము గాడిదకు గంతకట్టి, దహనబలికి కట్టెలు చీల్చి, తన కుమారుడైన ఇస్సాకును, ఇద్దరు పనివాళ్ళను వెంటబెట్టుకొని బయలుదేరి, దైవం తనతోచెప్పిన ప్రాంతానికి వెళ్ళాడు. బహుశ; ఈ సంగతిని ఆయన శారమ్మకు చెప్పియుండకపోవచ్చును! ఒకవేళ చెపితే, ఆ మాతృమూర్తి అందుకంగీకరించేదో, లేదో? బంధుమిత్రులకు గాని, చివరకు తనతోవస్తున్న పనివారికి గాని అబ్రాహాము తెలుపలేదు. ఆమాటకొస్తే కుమారునికి కూడా ఈ విషయం తెలియదు! ఆధ్యాత్మిక విషయాలలో కొన్ని సందర్భాలు, కొన్నికొన్ని సంభాషణలు ఎవరికో, ఎప్పుడు, ఏవిధంగా చెప్పాలో ఆవిధంగా చెప్పటమే కుటుంబ యజమాని ధర్మం! పరిస్థితుల దృష్ట్యా ఒకవేళ కొన్నిసార్లు చెప్పకపోయినా బాధాకరం కాదు! ఇందులో కుటుంబ శ్రేయస్సు, తద్వారా సమాజ శ్రేయస్సు ప్రధానాంశాలుగా ఉండాలి. అవి కార్యరూపం ధరించిన తరువాత, సర్వజన విదితాలౌతాయి!

అబ్రాహాము తన పనివారితో - "మీరు గాడిదతో ఇక్కడనే ఉండుడి. నేనును, ఈ చిన్న వాడును అక్కడికి వెళ్ళి (దేవునికి) మ్రొక్కి మరలా మీ యొద్దకు వచ్చెదమని చెప్పి, దహనబలికి కట్టెలు తీసుకొని, తన కుమారుడగు ఇస్సాకుమీద పెట్టి, తన చేతితో నిప్పును, కత్తిని పట్టుకొనిపోయెను" (ఆదికాండం 22:5,6). ఆ తండ్రీకుమారులు పర్వతారోహణం చేస్తున్నారు. తండ్రి ఉద్విఘ్నమానసంతో, కుమారుడు ఉద్వేగభరిత స్వాతంతో మౌనంగా సాగిపోతున్నారు. కత్తి, నిప్పులు మాత్రం కనిపిస్తున్నాయి. తండ్రిచేతులలో! బల్యర్పణకు గొఱ్ఱెపిల్ల కనిపించటం లేదు. తండ్రి ఏమీ మాటడటంలేదు. ఇదేమీ అర్థంకాని ఇస్సాకు, అమాయకంగా తండ్రివైపు చూస్తూ 'నా తండ్రీ అని పిలిచెను. అందుకతడు ఏమి నా కుమారుడా, అనెను. అప్పుడతడు నిప్పును, కట్టెలును ఉన్నవి గాని, దహనబలికి గొఱ్ఱెపిల్ల ఏది..' అని అడిగాడు (ఆదికాండం 22:8).

కుటుంబంలోని పెద్దలు చిన్నపిల్లలకు ఏ విషయాన్నైనా ఎంతవరకు చెప్పాలో, అంత వరకే చెప్పాలి. ఆవిధంగా చెప్పి ఆగ్రహావేశాలు తగ్గించే ప్రయత్నం చేయాలేగాని అగ్నిలో ఆజ్యంపోసినట్లుగా, విషయాన్ని భయంకరంగా చెప్పి, భగ్నమండింపకూడదు. నిజానికి యిదొక పరీక్ష మాత్రమే!

ఇద్దరూ పర్వతాన్నధిరోహించారు. దైవం సంకేతించిన స్థలానికి చేరారు! అబ్రాహాము, ఇస్సాకు ఇద్దరూ కలిసి అక్కడ బలిపీఠం నిర్మించారు. కట్టెలు చక్కగా పేర్చారు. యౌవనావిర్భావంతో, వినూత్న విలాసాలు చిందే కుమారుని బంధిస్తున్నాడు తండ్రి! కుమారుడు నివ్వెరపోలేదు! భక్తిప్రపత్తులతో, వినయవిధేయతలతో చూస్తున్నాడు. తండ్రినోట అలవోకగా కొన్ని మాటలు వెలువడ్డాయి..! నా కుమారుడా! ఆ దైవం నిన్నే కోరుకున్నాడయ్యా" అని! ఆ కుమారుడు - "తండ్రి! అంత అదృష్టమా"! అని, భక్తిపారవశ్యంతో ఒదిగిపోయి, బంధీ అయ్యాడు. ఆ తండ్రి సంశయిపనూలేదు, కుమారుడు యిదేమిటని విజృంభించి, ఎదురు తిరగనూలేదు! నేటి యువత స్వేచ్ఛ పేరుతో, వినయవిధేయతలకు, తల్లిదండ్రులయెడల, పెద్దలయెడల ఉండవలసిన భక్తిగౌరవాలకు తిలోదకాలిచ్చి, తిరుగుబాటు స్వభావంతో, విచ్చలవిడితనంతో చిన్నాపెద్దల తారతమ్యం లేకుండా, చెలరేగి అదుపుతప్పి ప్రవర్తించటం.. అందరికీ ప్రమాదకరం! లేఖనాలను, దైవాజ్ఞలను అతిక్రమించి, నాగరికత పేరుతో వెర్రి తలలు వేయటం హాస్యాస్పదం! "నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో, నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రినీ, నీ తల్లినీ సన్మానించుము" (నిర్గమకాండం 20:12). ఈ యాజ్ఞను గాలికివదలివేసి, జననీజనకులను సన్మానించటానికి బదులు, అవమానించటం అమానుషం! "నా కుమారుడా, నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము. నీ తల్లిచెప్పు బోధను త్రోసివేయకుము" (సామెతలు 1:8). లేఖనాలను గమనించి, గౌరవించి, ఇస్సాకు వినయశీలమును ఆకలింపుచేసుకొని తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించి, వారి మాట వింటే, యౌవనస్థులకు బంగారు భవిష్యత్తు ప్రాప్తిస్తుందని నొక్కి వక్కాణింపవచ్చు!

అబ్రాహాము, ఇస్సాకులు చేస్తున్నదొక అపూర్వ భక్తి విశ్వాసభరిత బల్యర్పణ! సాధుసజ్జన సంపూర్ణ సమర్పణ! కన్నతండ్రే తన కుమారుని, అపార భక్తివిశ్వాసాలతో, దైవానికి సమర్పించే స్వచ్ఛంద



రెవ.డా.యేసుపాదం


పి.ఇమ్మానుయేల్

● మనుషులు పుట్టుకతో పాపులన్న రెవ.డా.పి.యేసుపాదం(విశాఖపట్నం) బోధను గురించి 'క్రైస్తవనాడు' పేపర్లో ఇవ్వబడిన ముందస్తు ప్రకటనపైనే స్పందించి, ఖండన తెలిపారు బిషప్ కె.జాన్‌దేవదాస్ (హైద్రాబాద్)

● 'క్రైస్తవనాడు'లో గత డిసెంబర్‌లో 'జ్ఞానుల చరిత్ర అని ప్రచురించబడిన దానిపై కూడా బిషప్ కె.జాన్ దేవదాస్ స్పందించారు. రచయిత పి.ఇమ్మానుయేలు (విశాఖ) గారితోబాటు వారి ఖండనతో కూడిన వారి స్పందనను 'క్రైస్తవనాడు'కు పంపారు.

**(ఆ యా రచనలు.. వాటిపై స్పందనలను తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో ప్రచురించగలం – ఎడిటర్)**


బిషప్ కె.జాన్ దేవదాస్

## ఆధ్యాత్మిక విజ్ఞాన ధారావాహిక - 4

# అభ్యర్థన - ఆచరణ - ఆశీర్వాదము

### ఆయన మీతో చెప్పునది చేయుడి

మహాయజ్ఞం! దైవాజ్ఞను పాటించి, నిర్వహించే నిరుపమానబలియాగం! సమస్త సృష్టి ఆశ్చర్యచకితమై పరికిస్తూవుంది! పంచభూతాలు నివ్వెరపోయి నిరీక్షిస్తున్నాయి! అబ్రాహాము కరవాలము కన్నకుమారుని వధించటానికి పైకిలేచింది! దేవదూత స్వరం, పరలోకంనుండి, అబ్రాహామా, అబ్రాహామా! అని ప్రతిధ్వనించింది! ఆ భక్తశేఖరుడు విశ్వాస వీరుడైన అబ్రాహాము. ఒక్కక్షణం తమాయించుకొని, దిగి, చుట్టూ పరికించాడు!

"ఆ చిన్నవానిమీద చెయ్యి వేయకుము. అతనినేమియు చేయకుము. నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్యవెనుదీయలేదు గనుక, నీవు దేవునికి భయపడువాడవని ఇందువలన నీకు కనబడుచున్నదనెను" (ఆదికాండం 22:12). దేవుడు నరబలిని ఎంతమాత్రమూ కోరేవాడుకాదు. నరులను సంరక్షించి వారికి దీర్ఘాయువును(గహించి, ఫలింపజేసేవాడు మాత్రమే కాని, బల్యర్పణలతో ప్రాణాలు హరించేవాడు ముమ్మాటికీ కాదు! ఆయన భక్షకుడు కాదు, సర్వమానవ సంరక్షకుడే!

అబ్రాహాము వెనుకవైపు చూడగా, పొదలో కొమ్ములు తగులుకొనియున్న ఒక పొట్టేలు కనిపించింది. "అబ్రాహాము వెళ్ళి ఆ పొట్టేలును పట్టుకొని, తన కుమారునికి మారుగా పెట్టి, దహనబలిగా అర్పించెను". అబ్రాహాము ఆచోటికి 'యెహోవా యీరే' అని పేరుపెట్టెను (ఆదికాండం 22:13,14). ఇక్కడ అబ్రాహాము యొక్క విశ్వాస, వీరోదాత్తతలే కాకుండ, ఇస్సాకు యొక్క వినయవిధేయతలు, సాత్వికసహసాలు కూడా పేర్కొనదగినవి. అతడు క్రీస్తుప్రభువు యొక్క మరణపునరుత్థానాలకు సూచనగా, ముంగుర్తుగా ఉండి, అర్పింపబడి, మరణశయ్యనుండి తిరిగిలేచాడు. మౌనముగా ఉండి, మరణవిజయుడై, క్రీస్తుప్రభుని త్యాగపూరిత బలియాగానికి సాదృశ్యమయ్యాడు. అందుకే ఈ సంఘటనను గూర్చి భక్త పౌలు హెబ్రీసంఘానికి వ్రాస్తూ "అబ్రాహాము మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై, తన యేకకుమారుని అర్పించి, ఉపమానరూపముగా అతనిని మృతులలోనుండి మరల పొందెను" అంటున్నాడు (హెబ్రీ 11:19).

"యెహోవా దూత రెండవమారు పరలోకము నుండి అబ్రాహామును పిలిచి యిట్లనెను – నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుతీయక ఈ కార్యము చేసినందున, నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశనక్షత్రములవలెను, సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును, నిశ్చయముగా విస్తరింపజేసెదను. నీ సంతతివారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు. మరియు నీవు నామాట వినినందున, భూలోకములోని జనములన్నియు, నీ సంతానము వలన ఆశీర్వదింపబడును. నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెనెను" (ఆదికాండం 22:15-18). అబ్రాహాము విశ్వాసము, ఇస్సాకు విధేయతలు దేవునికి తెలిసినప్పటికి, ఈ విశ్వాస ప్రదర్శన ద్వారా ప్రపంచ ప్రజలు వారి గొప్పతనాన్ని, భక్తిప్రవత్తులను ఆదర్శంగా తీసుకోవాలని, ఇలాంటి పరీక్షకు దేవుడే అనుమతించాడు!

ఈనాడు ప్రభువు మన కుమార్తెలను, కుమారులను బలిగా అర్పించమని గాని, మనము చేయలేని పనులను చేయమని గాని, మోయలేని బరువును మోయమని గాని, ఆజ్ఞాపించటంలేదు. దేవుడు మనలో చెప్పిన చిన్నచిన్న పనులను, మనకు సాధ్యమైనవాటిని కూడ చేయకుండ నిర్లక్ష్యంవహిస్తూ ఆశీర్వాదాలు మాత్రం అపరిమితంగా రావాలని కోరుకుంటున్నాము. ఎలా వస్తాయి? ఆలోచించండి! కాబట్టి నిర్లక్ష్యం, నిర్లిప్తత, నీరసభావాలను విడిచిపెట్టి, దేవుడు చెప్పినదానిని విని, ఆచరించినట్లయితే, మన ఊహాలకందనన్ని ఆశీర్వాదాలను(గహించి, మనలను ఆయన ఫలభరితులనుగా చేస్తాడనేది తిరుగులేని సత్యం! – మరనాత. (సశేషం)

**అబ్రాహాము (ఆదికాండం 22 అధ్యాయం)**

సీ॥ దైవాజ్ఞ తలదాల్చితన దేశమును, బంధు
వర్గమున్ వీడిన భక్తిపరుడు,
విశ్వాసవీరుడై, వినయసంపన్నుడై
అందరికాదర్శుడైనవాడు,
వాగ్దానఫలముల వారసుడైయుండి
గర్వంబు నెఱుగని ఘన యశుండు,
దైవమా తనిచుట్టు తనకవచము నుంచె
నని విని, విఖ్యాతిగని సుకీర్తి!

తే॥గీ॥ ప్రాకటంబుగ తనకన్న యేకసుతుని
దేవ దేవునికొసగిన ధీయుతుండు,
ప్రభుని దృష్టికి ష్టుందైన శుభచరిత్రు
దందరికి ప్రీతిపాత్రు దయ్యబ్రాహాము!

# ప్రకటన గ్రంథము 4



**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

25. 1:17-18 వచనములలో యోహాను చూచిన దర్శనము వలన తనకు ఏమి సంభవించెనో చదువగలము. (యెషయా 6, యెహెజ్కేలు 1:28, 2:3, దానియేలు 8:27, 10:5-18, అపో॥కా 9:3-8).

26. 1:17 నందు భయపడకుము అను మాట బైబిల్ లో 80 పర్యాయములు కలదు. దేవుని ప్రత్యక్షత వలన మానవునికి భయము కలుగును, కనుక సామాన్యముగా అట్టి పరిస్థితిలో భయపడకుము అను మాటపలికియున్నాడు.

27. 1:18 నందు "నేను జీవించువాడను" అను మాటను బట్టి యోహాను యేసుక్రీస్తు దర్శనము పొందియున్నాడని గుర్తించగలము (అపో॥కా 2:25-36, 1కొరింథీ 15:1-23, కొలస్సీ 2:14-17, ఎఫెసీ 2:14-15, యోహాను 21:14).

28. 1:19 నందు వ్రాయుము అను ఆజ్ఞ యోహాను పొందుకున్నాడు. 1:11నందు తాను చూడనై యున్నవాటిని వ్రాయుము అని చెప్పబడెను 1:16-18 లో చూచిన దర్శనమును వ్రాయుమని అతనితో చెప్పబడెను.

29. 1:19 నందు ప్రకటన గ్రంథము గ్రహించుటకు కలిగిన తాళపుచెవిని కనుగొనగలము. 29:1 చూచిన వాటిని వ్రాయవలెను అనగా దీపస్తంభముల మధ్య నున్న క్రీస్తు దర్శనము గురించి (ప్రకటన1). 29:2 ఉన్నవాటిని గూర్చి వ్రాయవలెను అనగా సంఘముల గురించి యోహాను 2, 3 అధ్యాయములలో వీటిని గురించి వ్రాసాడు. 29:3 వీటి వెంట కలగబోవు వాటిని గురించి అనగా సంఘముల పిమ్మట జరుగు సంఘటనల గురించి (ప్రకటన 4:1 నుండి 22:5 వరకు). ఇట్లు ప్రకటన గ్రంథము మూడు భాగములై ఉండుట చూడగలము. చూచిన వాటిని గురించి యోహాను ప్రకటన 1వ అధ్యాయములో వ్రాసాడు. సంఘములను గురించి 2, 3అధ్యాయముల వ్రాసాడు. 4:1 నందు "ఈ సంగతులు జరిగిన తరువాత" అనగా 1వ అధ్యాయములోని క్రీస్తు దర్శనము తరువాత మరియు 2,3 అధ్యాయములలో సంఘములను గురించి వ్రాసిన తరువాత "ఇక్కడికి ఎక్కి రమ్ము ; ఇక మీదట జరుగవలసిన వాటిని నీకు కనుపరచెదను" అని చదువుచున్నాము. కనుక 4:1 నందు వ్రాయబడినట్లుగా ఇక నుండి సంభవించు సంగతులు సంఘముల కాలము అయిన తరువాత అనగా సంఘము ఆరోహణమైన తరువాత సంభవించు సంగతులై యున్నవి. కనుక 4:1 నుండి 22:5 వరకు వ్రాయబడినవి గత చరిత్రగాని ప్రస్తుత సంఘ చరిత్రకు గాని చెందినవి కావు అని సామాన్యముగా గ్రహించగలము.

30. 1:20 నందున్న మర్మము అన మాట ప్రకటన గ్రంథములో 4 పర్యాయములు చదువగలము (1:20, 10:7, 17:5, 17:7).

31. 1:20 నందలి దీపస్తంభములు అనగా ఎటైనను కొనిపోవుటకు వీలు కలుగునట్టి దీపస్తంభములు. ప్రకటన గ్రంథములో 7పర్యాయములు వీటిని గురించి వ్రాయబడినది (1:12, 13, 1:20, 2:1, 2:5, 11:4). మరియు ఇతర చోట్లగూడ పేర్కొనబడినవి (మత్తయి 5:15, మార్కు 4:21, లూకా 8:16, 11:33, హెబ్రీ 9:2).

32. 1:20 నందు దూతలు అనగా సంఘకాపరులు. దూత అనుమాట మానవులను సంబోధించి వ్రాయబడుట కూడ చదువగలము (ప్రకటన 1:1, 1:30, 2:1, 2:8, 2:12, 2:18, 3:1, 3:7, 3:14, 15:1, 15:6, 15:8, 16:1-17, 17:1, 21:9, 21:17, 22:8-10).

33. ప్రకటన 1వ అధ్యాయములో క్రీస్తు దర్శనము పొందిన తరువాత వెంటనే 2, 3వ అధ్యాయములలో సంఘములను కావలసిన సందేశములను దేవుడు అందచేయుచున్నాడు. ఉన్నవాటిని గురించి అనగా సంఘములను గురించి అని అర్థము (1కొరింథీ 15:23, 15:1-58, 1థెస్స 4:13-17, 2థెస్స 2:7).

1. 2:1 నుండి 3:22 వరకు ఉన్నవాటిని గురించి అనగా సంఘములను గురించి యోహాను వ్రాయుచున్నాడు. 7 సంఘములను గురించి వ్రాయబడిన వాటిని మూడు విధములుగా అన్వయించుకోగలము.

ఎ. ఆనాటి 7 సంఘముల వాస్తవ పరిస్థితి అని అన్వయించుకొనుట : ఇందు వ్రాయబడిన సందేశములు వాస్తవముగా ఆనాడు ఆసియాలో ఉన్న 7 సంఘముల పరిస్థితులను తెలియచేయుచున్నది (1:4, 1:11, 1:20). ఆసియా అనగా ప్రస్తుతము టర్కి దేశము యొక్క పశ్చిమమున ఉన్న తీర ప్రాంతములు.

**(ఐదవ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

# నాయకత్వపు విలువలు



బిషప్.ఎం.ఎ.పాల్

నిన్నవాళ్యంమైన, నిరీక్షణ లేని గందరగోళ పరిస్థితిల్లో ఉన్న ప్రపంచములో మనం జీవిస్తున్నాము. దినదినానికి నైతిక విలువలు దిగజారి పోతున్నాయి. జీవితము లోని ప్రతిరంగములోను నాయకత్వములోటు హెచ్చుగా ఉన్నది. ఏ సమాజమైతే లోకరీతిలో స్థాపింపబడి లోకానుసారముగా కట్టబడుతుందో ఆ సమాజము తప్పకుండా శిథిలమైపోతుంది. గొప్ప సామ్రాజ్యాలైన ఐగుప్తు బబులోను మరియు రోమా సామ్రాజ్యాలు ఎన్నో తరాలు నిలిచియుండునట్లు గొప్ప ఆశయాలతో నిర్మింపబడినప్పటికి విచారకరమైన విషయమేమంటే అవికూడా అదృశ్యమై పోయినవి. జ్ఞాపకముంచుకొనదగిన విశేషాలేమీ మిగల్చకుండానే పూర్తిగా నాశనమైపోయినవి. కాని, స్థిరమైన రాజ్యము, మరియు అత్యున్నతమైన సార్వభౌమాధికారములు కలిగియున్న నాయకుడైన ప్రభువైన యేసు క్రీస్తు మనకున్నాడు.

యేసు క్రీస్తు రాజుగాను, నాయకునిగాను జన్మించెను. నాయకత్వమును గూర్చిన అద్భుతమైన పాఠములను క్రీస్తు యేసు యొక్క జీవితము నుండి నేర్చుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పి 2: 5-11లో క్రీస్తు తన్ను తాను తగ్గించుకొనే తత్వమును సేవకునిగా ఆయన పాత్ర యొక్క స్వభావమును, శైలిని ప్రత్యక్షపరిచాడు. ఇక్కడ క్రీస్తు ఏవిధముగా పరలోక మహిమను విడచి ప్రజలకు సేవ చేయుటకు ఒక సేవకుని బాధ్యతను తన మీద వేసుకొనిన విధానమును బట్టి తండ్రియైన దేవుడు భూమి మీదను, పరలోకములోను కూడా అత్యున్నత స్థానమునకు ఆయనను హెచ్చించెను. అదేమనగా ప్రతిమోకాలు ఆయన నామమున వంగునట్లును, ప్రతినాలుక యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును హెచ్చించెను. సేవకుని స్థానమునుండి హెచ్చించ బడుటకు మూలము తగ్గించుకొనే తత్వమని మనము గ్రహించగలము. ఇచ్చట సేవకుడు, నాయకుడు అను రెండు విధములైన స్వభావములను చూచుచున్నాము. సమర్థుడైన నాయకుడుగా ఉండవలెనంటే సేవకునిగా ఉండుట నేర్చుకోవాలి.

అధికారమును ఆశించుట ద్వారా అనేకసార్లు మనము ఇతరుల మనస్సును నొప్పించవచ్చు. అన్యులు కూడా అజ్ఞానము చేత ఇతరులపై తమ అధికారమును ఉపయోగించుదురు. లేఖనమందలి యేసు బోధలు నాయకుడు సేవకునిగా ఉండాలని తేటపరుచుచున్నవి. స్వయంగా యేసుక్రీస్తు కూడా ఈ లోకమునకు మనుష్యులకు సేవచేయుటకేగాని, సేవ చేయించు కొనుటకు రాలేదు. మార్కు 10:45 లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అందరికొరకు తన ప్రాణము అర్పించుటకు వచ్చెనని సెలవిచ్చాడు.

ధర్మశాస్త్రప్రవీణుడు, సెన్‌హెడ్రీన్ సభలో అధికారముగల ప్రసిద్ధిచెందిన నాయకుడునైన పౌలు తిరిగి లేచిన క్రీస్తు చేత సంధింపబడిన తరువాత అతని జీవితము పూర్తిగా రూపాంతరము చెందినది. మూడు సంవత్సరములు అరేబియా దేశములో ఉండి విజయవంతమైన జీవితమునకు రహస్యాన్ని మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యుడుగా ఉండుటకు నేర్చుకొనెను. తాను యేసుక్రీస్తు యొక్క "ద్యూలాస్" అని వ్యాఖ్యానించెను. ఒక బానిసకు ప్రత్యేకమైన హక్కులు కాని, ఆధిక్యతలు కాని ఉండవు. అతడు తన యజమాని ఆజ్ఞలకు విధేయత చూపవలసినదే. ఇతరులను ప్రభావితము చేయగల ప్రతిభావంతమైన నాయకత్వము లోబడుట అనే మాదిరి ద్వారానే చూపించగలము. (ఫిలిప్పీ 3:17) సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి, మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురిపెట్టి చూడుడి. అందుచేత పౌలు తీతుకు మాదిరి కరమైన మంచిపనులు చేయవలెనని హెచ్చరించెను.

తీతు 2:7 "పరపక్షమందుడువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యములు విషయమై మదిరిగా కనబరుచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనది గాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను'. పౌలు ఇట్టి సలహానిచ్చి పెద్దలను ఏర్పాటు చేయుటకు తీతును క్రేతులో విడిచి పెట్టెను.

తీతుకు 1:5 "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించుట నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని". ఎందుకనగా క్రేతునందలి సంఘములో ఎటువంటి లోపములు కలిగియున్నదో ఈ క్రింది వచనములు ద్వారా మనము గ్రహించగలము. (తీతు 1:10-12). దేవుని ఎరుగుదుమని వారు చెప్పుచుందురు గాని, అసహ్యులను, అవిధేయులను ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతు 1:16). ఇట్టి జనుల మధ్య తీతు నాయకత్వము వారిని ప్రభావితము చేసి అచ్చటి సేనను స్థిరపరచెను.

**నాయకునికుండవలసిన అర్హతలు:**

ఒకడు శిష్యుడు కాకుండా నాయకుడు కాలేడు. ఒక నాయకుడు యథార్థవంతుడై యుండాలి. దర్శనము కలవాడై యుండాలి. (సామెతలు 29:18)

సామెతలు 28: 18"యదార్థముగా ప్రవర్తించువాడు రక్షింపబడును. మూర్ఖప్రవర్తన గలవాడు హఠాత్తుగా పడిపోవును". నాయకుడు దేవుని యొక్క ఉద్దేశ్యమును, ప్రణాళికను ఎరిగినవాడై విధేయతకలవాడై యుండాలి. ఇతడు పాపముతోను, లోకముతోను, ఎన్నడూ రాజీపడనివాడై యుండాలి. భవిష్యత్తును గూర్చి సరియైన గ్రహింపు కలిగి, ప్రణాళికబద్ధంగా జీవించే వాడై యుండాలి. ఎటువంటి భాధ్యతనైన స్వీకరించువాడై యుండాలి. పరిపక్వమైన స్థితికలవాడై యుండాలి.


మరి ముఖ్యముగా నాయకుడు కాపరి హృదయమును కలిగిన వాడై వాక్యమును భోధించగల సమర్థుడై యుండవలెను. అతడు తన కుటుంబ వ్యవహారములను, సేవాభారాన్ని సమర్ధవంతముగా నిర్వహిస్తూ తన మాదిరికరమైన జీవితము ద్వారా ఇతరులను నడిపించలగాలి. ఇతరులను నడిపించవలెనంటే నాయకుడు ప్రతిభావంతుడుగాను, అధికారముతో కూడిన జయ జీవతము కలిగి ఏ విషయమునందును రాజీపడనివాడుగా ఉండవలెను. (తీతు 1:5-9).

ఇటువంటి దైవిక నాయకత్వపు ఆవశ్యకత ఈనాడు ఎంతో ఉంది. తన ప్రజలను సరియైన మార్గములో నడిపించుటకై సమర్థులైన నాయకుల కొరకు దేవుడు వెదుకుచున్నాడు.

యిర్మియా 23:3,4"మరియు నేను వాటిని తోలివేసిన దేశములన్నిటిలో నుండి నా గొర్రెల శేషమును సమకూర్చి తమ దొడ్లకు వాటిని రప్పించెదను. అవి అభివృద్ధిపొంది విస్తరించును. ఇక మీదట అవి భయపడకుండను బెదిరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను వీరు నా గొర్రెలను మేపెదరు ఇదే యెహోవా వాక్కు".

ఈలాంటి దైవిక లక్షణములు గల నాయకులను దేవుడు లేపును గాక. ఆమెన్.

# మరో ఆత్మీయ విప్లవం రావాలి..



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైదరాబాద్

జీవితం నిరంతరాధ్యయన ప్రయాణం. ముందుకేసే ప్రతి అడుగూ మనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పుతుంది. నేర్చుకునే అలవాటు, సామర్థ్యం లేనివాడు నీరసపడపోతాడు, సమాజాన్ని నిర్వీర్యం చేస్తాడు. యేసుప్రభువుతో మూడున్నరేళ్ల సహజీవనం, సహవాసంలో ఆయన శిష్యులంతా ఎన్నో గొప్ప పాఠాలు నేర్చుకున్నారు. తాము దేవుడు ఒక అద్భుత సంకల్పంలో భాగమన్న గ్రహింపు యేసు మరణం, పునరుత్థాన, అవరోహణాల అనంతరం వారి జీవితాలను సమూలంగా మార్చేసింది. కానీ ఆ పన్నెండు మందిలో ఒకడైన యూదా ఇస్కరియోతుకు ప్రభువుతో గడిపిన ఆ మూడున్నరేళ్ల కాలం ఎంత గొప్పదో అర్థం కాలేదు. అందుకే దేవుని సంకల్పాలతో అతను ఏమీ నేర్చుకోలేదు. సరికదా ద్రోహిగా, వెన్నుపోటుదారుగా చరిత్రలో మిగిలిపోయాడు. పరలోకానికి ప్రజల్ని పంపే మహత్తర బాధ్యతనిచ్చిన ప్రభువును అమ్మేసి తానే నరకంలో నిరంతరం మగ్గే భ్రష్టత్వాన్ని చేజేతులా కొనితెచ్చుకున్నాడు. ఆ రోజుల్లో ప్రభువును కొన్ని వందలమంది వెంబడించేవారు. కానీ తన శిష్యులుగా యేసుప్రభువు 12 మందిని మాత్రమే ఎంపిక చేసుకున్నాడు. అలా ఎంపిక కావడం ఎంతటి భాగ్యమో. ఎంతటి ఆధిక్యతో ఇస్కరియోతుకు అర్థం కాలేదు. పరలోకాధినేత, నిత్యత్వ ప్రధాత అయిన యేసుప్రభువును కేవలం ముప్పై వెండి నాణేలకు శత్రువులకు అమ్మేశాడంటే, అతనికి యేసు విలువ, తన పిలుపు విలువ, పరలోకం విలువ, ప్రాముఖ్యంగా దేవుని పరిచారకుడిగా తన విలువ కూడా అర్థం కాలేదన్నమాట. యూదా ఇస్కరియోతు లాంటి వారికి ఇప్పటికి కొరత లేదు. దేవునికన్నా డబ్బునే ఎక్కువగా ప్రేమించే ప్రతి విశ్వాసిలో, పరిచారకుడిలో, పాస్టర్లో, కుటుంబంలో, చర్చిలో ఒక యూదా కనిపిస్తాడు. మన కళ్లముందు ఇలాంటి యూదాలు ప్రతి నిత్యం ఎంతోమంది తారసపడుతుంటారు. ప్రజలకు పరలోకాన్ని పరిచయం చేసి వారిని పరలోక పౌరులను చేసే మహాభాగ్యాన్ని దేవుడిస్తే, దాన్ని మన పరిచారకులు డబ్బుకు, ఇతర ప్రలోభాలకు తాకట్టు పెట్టడం చూస్తే యూదాయే జ్ఞాపకం వస్తాడు. ఒకాయన తనతో కరచాలనం చేస్తే ఇంత అని ఒక 'రేటు కార్డు' పెట్టి మరీ డబ్బు వసూలు చేస్తాడు. మరొకాయన నూనె, ద్రాక్షారసం, రొట్టెను కూడా మార్కెట్ చేసి అమ్ముకుంటాడు. జేబురుమాళ్ళు, తువ్వాళ్లలో ఆత్మను 'నింపి' అమ్ముకునేది ఇంకొకాయన. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడే పరిస్థితి ఈనాడు మనది. అలనాటి తొలి క్రైస్తవులు, మిషనరీల త్యాగాలతో స్థాపితమైన సంప్రదాయ చర్చీల 'ఇంటి భోజనం' కన్నా అద్భుతాలు, స్వస్థతలు, ఆశీర్వాదాల 'జంక్ ఫుడ్' పెట్టే పుట్టగొడుగుల్లాంటి చర్చీలే ఇప్పుడు కోట్లలో డబ్బు దండుకొంటూ ఎంతో ఆత్మీయమైనవిగా చలామణిలో ఉన్నాయి.

సాధారణ విశ్వాసుల ఆలోచనా సరళిలో ముందు మార్పురావాలి. దేవుని మహోన్నత విలువలు వారికి ముందుగా అర్థం కావాలి. పాపక్షమాపణ, పశ్చాత్తాపం కొరవడిన ఆత్మీయ విలువలు లేని విశ్వాసులే 'కొత్తొక వింత, పాతొక రోత' అన్నట్టుగా క్రైస్తవ సమాజాన్ని ఇలా దిగజార్చుతున్నారు. అమ్మ లేదా భార్య వండిపెట్టే ఇంటి భోజనంలో రుచితో పాటు శుచి, పౌష్టిక విలువలు, ఆమె ప్రేమ కూడా మిళితమై ఉంటుంది. కేవలం లాభ దృష్టితో వండి వడ్డించే హోటల్ భోజనం లేదా జంక్ ఫుడ్ లాంటి 'ఆత్మీయాహారం' రుచిగా ఉంటుంది కానీ పౌష్టిక విలువలు లోపించి విశ్వాసులను ఆత్మీయ రుగ్మతులపాలు చేస్తుంది. చరిత్రలో 'చర్చి' మానవీయ విలువల స్థాపనలో మౌన విప్లవాన్ని తెచ్చింది. ఒకప్పుడు చర్చిలంటే శ్రావ్యతకు, ప్రశాంతతకు, అత్యున్నతమైన ఆదర్శాలకు నిలయాలు. కానీ ఇపుడు ఎక్కడ చూసినా ధ్వని కాలుష్యం, ఆత్మీయ కాలుష్యం, కృత్రిమత్వం, ఆడంబరమే... ఇవన్నీ ఇస్కరియోతు పోకడలే!!..

# ప్రార్థనా శక్తి



డా.పి.బి.మనోహర్
తెనాలి

నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమై బహుబలముగలదై యుండును (యాకోబు 5:16)

పాస్టర్ సుధీర్ చక్కగా ప్రసంగం చేస్తారని పేరు పొందారు. ఆయన సంఘము క్రమేపీ పెద్దదయింది. ఆయన ప్రసంగం వినటానికి అనేకులు తరలి వచ్చేవారు.

ఆయన ప్రసంగం చేయునప్పుడు ఒక వృద్ధుడు చివరి బెంచీలో కూర్చొని ఉండేవాడు. అతనిని ఎప్పుడు చూచినా కళ్లు మూసుకునే ఉండేవాడు. తాను ఇంత ఆసక్తికరమైన ప్రసంగము చేస్తున్నా ఆ వృద్ధుడు నిద్రపోతున్నాడని సుధీర్ విసుగుకొనేవారు. ఒకరోజు సుధీర్ దేవునిని ప్రార్థిస్తూ "ప్రభువా! నాకు యింత మంచి జ్ఞానము ఇచ్చినందుకు వందనములు. నీవిచ్చిన జ్ఞానము వలననే నేను ఇంత చక్కని ప్రసంగము చేయగలుగుతున్నాను. అనేక మందిని మార్చగలుగుతున్నాను" అన్నారు. అప్పుడు ప్రభువు స్వరము అతనితో "నీ ప్రసంగము వలన అనేకులు మారుట లేదు. ప్రజల హృదయాలు కదిలింప బడుటకు కారణము చివరి బెంచీలో కూర్చొని ప్రార్థిస్తున్న వృద్ధుని విజ్ఞాపనలే" అని పలికింది.

జీన్ వేనియర్ అనే భక్తుడు "ప్రపంచములో గొప్ప విషయములు జరుగుటకు ఎవరికీ తెలియని వ్యక్తుల ప్రార్థనయే కారణము. నేను పలికే ప్రతి మాటకు ముందు అనేక మాటలను దేవునితో పలకాలి. ప్రజల కొరకు దేవుని యొద్దకు నేను వెళ్లాలి. ప్రజల యొద్దకు దేవుని కొరకు వెళ్లాలి" అని అన్నాడు. సువార్త మర్మమును ధైర్యముగా తెలియజేయుటకు నేను మాటలాడ నోరు తెరచినప్పుడు దానిని గూర్చి నేను మాటలాడ వలసినట్లుగా ధైర్యముతో మాటలాడుటకై వాక్శక్తి నాకు అనుగ్రహింపబడునట్లు నా నిమిత్తము పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు అని పౌలు భక్తుడు కోరుచున్నాడు. (ఎఫెసీ 6:19,20)

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# అసహనము

**'ఓర్పు'** అనేది ఆత్మ ఫలములలో ఒకటి. ప్రతి విశ్వాసి 'ఓర్పు' అనే సుగుణము కలిగి యుండాలి. దీర్ఘ శాంతము, సహనము ఓర్పునకు పర్యాయ పదములు. నీవు పరిశుద్ధాత్మతో నింప బడినప్పుడు 'ఓర్పు' అనే ఆత్మఫలమును పొందుతావు. జీవిత ములోని శ్రమలు ఎదుర్కొనడానికి ఓర్పు కావాలంటే సిలువలో వ్రేలాడుతున్న యేసయ్యను తలంచుకోవాలి. సిలువలో వ్రేలాడుతూ కూడ పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరుగుబాటు అంతటిని ఓర్చుకొనిన ఆయనను తలంచుకోవాలి.

**'మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకము ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి.'** – హెబ్రీ 12:3

క్రీ.పూ. దాదాపు 700 సంవత్సరాల క్రితమే యెషయా ప్రవక్త ఆయన సిలువ మరణమును గూర్చి ప్రవచించాడు.

**'మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరవలేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను.'**

– యెషయా 53:6–8

ప్రభువును నిందించారు, హింసించారు, అన్యాయపు తీర్పు తీర్చారు, పిడిగుద్దులు గుద్దారు. ముఖము మీద ఉమ్మివేశారు. ఆకాశమునకు భూమికి మధ్యలో మండుటెండలో సిలువలో వ్రేలాడుతున్నాడు. తలపై ముళ్ల కిరీటము, దేహమంతా రక్తసిక్తమైయుంది. కాళ్లు చేతులలో మేకులు దిగగొట్టారు. సిలువలో చిత్రహింసలు అనుభవిస్తూ కూడ దూషించువారిని బదులు దూషింపలేదు. బాధింపబడినను నోరు తెరువలేదు. యేసు ప్రభువు సిలువలో చూపిన ఆ దీర్ఘశాంతమును నీవు కలిగియుండాలి. శ్రమపడుతూ కూడ తన సమాధానము కోల్పోలేదు. నీ జీవితములో ఇట్టి సహనము కలిగియుండాలి. ఆ ప్రభువునే మాదిరిగా ఉంచుకొని ముందుకు సాగాలి.

**'ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును.'** – ప్రసంగి 10:4

**'మీరు మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించుకొందురు.'** – లూకా 21:19

కుటుంబములో సమస్యలు ఎదురయినప్పుడు వాటిని ఎదుర్కొనే శక్తిలేక శ్రమలు సహించే ఓర్పులేక చాలామంది ఆత్మహత్యలు చేసికుంటారు. ఓర్పు లేనందుకే లోకములో ద్రోహకార్యములు జరుగుతున్నాయి. దుర్మార్గుడైన భర్తను ఓర్చుకొనే శక్తి భార్యకుండదు;

గయ్యాళియైన భార్యను ఓర్చుకొనే శక్తి భర్తకు ఉండదు. కలిసియుండలేక విడిపోతారు. కుటుంబములు విచ్ఛిన్నమవకుండ పాడవకుండ ఉండాలంటే ఓర్పు ఎంతో అవసరము. దైవ భయముతో ప్రార్థనతో ఓర్పుతో నేర్పుతో కుటుంబమును ముందుకు నడిపించాలి. అట్టి కుటుంబములు దేవుని దీవెనలు పొందుతాయి. దేవుని దివ్యమైన సమాధానము ఆయన సన్నిధిని కుటుంబములో ఉంటుంది.

**'నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.'** – యాకోబు 1:2,3.

శ్రమలు, శోధనలు సహించడము ద్వారా ఓర్పు అనే గొప్ప ఆత్మఫలమును పొందుతావు. కావున మీరు శోధనలో పడునప్పుడు అది మీ విశ్వాసమును పరీక్షిస్తుందని గ్రహించి అది మహానందమని యెంచుకోవాలని యాకోబు భక్తుడు సెలవిస్తున్నాడు. మీరు సంపూర్ణులు ఏ విషయములో కొదువలేని వారుగా ఉంటునట్లు ఓర్పు తన క్రియను కొనసాగిస్తుంది. యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్) సంఘము ఆరంభించి 21 సంవత్సరాలు పూర్తి అయిందంటే, సంఘము ఇంతగా అభివృద్ధి పొందిందంటే ఏదో పుట్టగొడుగులా అప్పటికి అప్పుడు పుట్టుకొచ్చింది కాదు. దీని వెనుక ఎంతో ఓర్పు సహనము ఉంది. ఎన్నో నిందలు, అవమానములు, వ్యతిరేకత అనుభవించాను. శారీరకముగా, మానసికముగా వేదనపడ్డాను. శ్రమపడినందుకే ఈ రోజు ఇంత గొప్ప ఆత్మలపంటను చూడగలుగుతున్నాము.



డా.జాయ్ చెరియన్

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్

రాం నగర్, (హైద్రాబాద్)

కార్యసాధనకు ఓర్పు ఎంతో అవసరము. కోడిగ్రుడ్డు 21 రోజులు ఓర్చుకుంటే పిల్ల అవుతుంది. ఓర్చుకుంటే ఓరుగల్లు పట్టణము నీదవుతుందని అంటారు. శోధనలు శ్రమలు ఎదురైనప్పుడు భయపడి పారిపోవడము సరి కాదు. మీ ప్రాణము అలసట పడకయు విసుకకయు ఉండునట్లు ప్రభువును తలంచుకోవాలి. ప్రభువు ఆనాడు సిలువలో తన ఓర్పును కోల్పోతే ఈనాడు మనకు రక్షణ ఉండేది కాదు. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. కొందరు స్త్రీలకు ఓర్పులేక చిన్న చిన్న గొడవలకే కుటుంబము విడచి పుట్టింటికి వెళ్లిపోతారు. కాని అక్కడ నీకు అవమానమే ఎదురవుతుంది. నీ కుటుంబము ఆశీర్వదింపబడాలంటే నిన్ను నీవు తగ్గించుకొని ఓర్పు కలిగియుండాలి. శ్రమలు సహిస్తు విశ్వాసముతో ప్రార్థించినప్పుడు దేవుడు తప్పక నిన్ను కనికరించి నీ కుటుంబమును ఆశీర్వదిస్తాడు. శ్రమలో నీకు తోడైయుండి ఆ శ్రమలో నుండి విడిపిస్తాడు. అందుకే శ్రమలయందు ఆనందించడము నేర్చుకోవాలి.

**'అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందు అతిశయపడుదము.'** – రోమా 5:3,4.

కొందరికి ఓర్పులేక తొందరగా కోపగిస్తారు. కాని పరిశుద్ధ గ్రంథములో **'ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను.'** (యాకోబు 1:19) అని ఉంది.

కొందరికి ఎప్పుడు చూసినా హడావుడి తొందరపాటే, వివేచింపక మాట్లాడేస్తారు. మనము విశ్వాసులుగా ప్రతి విషయము ఓపికగా వినాలి. నిదానముగా ఆలోచించి మాట్లాడాలి. నిదానమే ప్రధానము అని పెద్దలంటారు. దహదారులపై కూడ 'నిదానమే ప్రధానము' అనే బోర్డులు కన్పిస్తాయి. మనము మనకు ముందున్న ప్రవక్తలను, వారి శ్రమనుభవమును, వారు చూపిన ఓపికను మాదిరిగా పెట్టుకోవాలి.

**'సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దాని కొరకు కనిపెట్టును గదా. ప్రభువు రాక సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచుకొనుడి. సహోదరులారా, మీరు తీర్పు పొందకుండు నిమిత్తము ఒకనిమీదనొకడు సణగకుడి; ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు. నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి. సహించినవారిని ధన్యులనుకొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనియున్నారు.'**

– యాకోబు 5:7–11

వ్యవసాయకుడు విత్తనము వేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తాడు. అలాగుననే విశ్వాసి దేవుని కార్యముల నెరవేర్పుకొరకు, ప్రార్థనకు జవాబు పొందడానికి ఓపికతో కనిపెట్టాలి. యోబు అన్ని శ్రమలనుభవించినా తన సహనమును విశ్వాసమును కోల్పోలేదు. ఎప్పుడూ దేవుని దూషించలేదు. దేవుని గూర్చి యుక్తమైన మాటలు మాట్లాడాడు. దేవుడు యోబును రెండంతలుగా ఆశీర్వదించాడు. కోల్పోయిన ప్రతిది రెండంతలుగా పొందాడు.

శ్రమలు సహించడము ద్వారా లభించే ఆశీర్వాదములలో ఒకటి ఓర్పు. ఒక యౌవనస్థుడు పాస్టర్‌గారి దగ్గరకు వెళ్లి ఓర్పు పొందునట్లు నా కొరకు ప్రార్థించమన్నాడట. అయితే ఆ పాస్టర్‌గారు అతనికి శ్రమలు దయచేయుమని ప్రార్థించాడు. నేను ఓర్పు కొరకు ప్రార్థించమంటే మీరు శ్రమలు కలుగాలని ప్రార్థించారెందుకు? అని ఆ యౌవనస్థుడు అడిగాడు. అప్పుడు పాస్టర్‌గారు – శ్రమలు సహించినప్పుడే ఓర్పును పొందుతావు. అని చెప్పాడు.

**'యెహోవాకొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను.**

– కీర్తన 40:1

దీర్ఘకాలముగా ఏదైనా అంశము కొరకు ప్రార్థిస్తున్నావా? ప్రార్థనాఫలము కొరకు ఎదురు చూస్తున్నావా? కొన్ని ప్రార్థనలకు వెంటనే జవాబు రాదు. ఆయనను సహనముతో కనిపెట్టాలి. ధైర్యమును విశ్వాసమును విడిచిపెట్టకు; తప్పకుండ ఒకరోజు నా ప్రార్థనకు జవాబు పొందుతాననే ధృడమైన విశ్వాసం దేవునియందు కలిగుండాలి. నీ ప్రతి ప్రార్థన ఆయన సన్నిధికి చేరుతుంది. ఆలస్యము అలక్ష్యము కాదు.

మలేషియాలో బొంగు (వెదురు) సాగు చేసే రైతులు భూమిని చదును చేసి విత్తనములు చల్లి నీరు కట్టి ఎరువుచేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తుంటారు. మొదటి సంవత్సరము ఏ ఫలము కనబడదు. అలాగే రెండవ సంవత్సరము, మూడవ సంవత్సరము, నాల్గవ సంవత్సరము ఎదురుచూస్తూనే ఉంటారు. శ్రమపడుతుంటారు గాని ఫలితము కనబడదు. ఐదవ సంవత్సరములో ఆ బొంగు కర్రలు 90 అడుగుల ఎత్తుకు పెరిగిపోతాయి. నాలుగు సంవత్సరాలు ఓపికతో కనిపెట్టి వారు పడిన ప్రయాసమునకు తగిన ఫలమును 5వ సంవత్సరంలో చూస్తారు. ఓర్పుతో కనిపెట్టి గొప్ప లాభము పొందుతారు.

**'కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది.'**

– హెబ్రీ10:34,36

**'నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి.'** – రోమా 12:12

దేవుని చిత్తము నెరవేర్చాలన్నా, దేవుని వాగ్దానములు పొందాలన్నా ఓర్పు ఎంతో అవసరము. ఓర్పుచేతనే వాగ్దాన ఫలము పొందుతావు. అబ్రహాము 25 సంవత్సరాలు కనిపెట్టిన తరువాత వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును పొందాడు. అనేకులు ఉత్సాహముగా ప్రభువును వెంబడిస్తారు. శ్రమలు రాగానే వెనుకడుగు వేస్తారు. అట్టివారి వలన దేవుడు సంతోషించడు. ప్రభువునందు మీ ప్రయాసము ఏనాడు వ్యర్థము కాదని యెరిగి ఆసక్తితో ఆత్మయందు తీవ్రత కలిగి ప్రభువును సేవించాలి. శ్రమలయందు ఓర్పుగలవారై ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. నీ శ్రమకు తగిన ఫలము చూస్తాననే నిశ్చయతతో ముందుకు సాగాలి. ఇతరులకు మేలు చేయాలన్నా, కీడు చేసిన వారిని ప్రేమించాలన్నా సహనం చాలా అవసరము. విసుగక మేలు చేస్తే తగిన కాలమందు పంటకోస్తాము.

ప్రతిభారమును సుళువుగా చిక్కులు పెట్టు ప్రతి పాపము విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయైన యేసువైపు చూస్తూ మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తాలని పౌలు భక్తుడంటున్నాడు.

**'ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.'** – హెబ్రీ 12:1,2

యేసుక్రీస్తు విశ్వాసము, నిరీక్షణ, ఓర్పు, ఆదరణ, ప్రేమ, సమాధానములకు కర్త. కావున ఆయనలో నీకు విస్తారమైన నిరీక్షణ ఉంది. నీవు ఇతరుల మారుమనస్సు, రక్షణ కొరకు ప్రార్థించినప్పుడు నీ నిరీక్షణను కోల్పోవద్దు. ప్రార్థనయందు పట్టుదల కలిగి; నిరీక్షణయందు సంతోషించాలి. విశ్వాసి పరిశుద్ధాత్మ శక్తిచేత నింపబడినప్పుడే ఓర్పు దీర్ఘశాంతము, సంతోషము, ప్రేమ, సమాధానము వంటి ఆత్మఫలములు ఉద్భవిస్తాయి.

**'కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొన వలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.'** – ఎఫెసీ 4:1–3

విశ్వాస జీవితమును కాపాడుకోవాలన్నా, నీ పిలుపును ఏర్పాటును కాపాడుకోవాలన్నా సంఘము కుటుంబము కట్టబడాలన్నా దేవుని కొరకు ఘనమైన కార్యములు చేయాలన్నా ఓర్పు ఎంతో అవసరము. పరిశుద్ధాత్మద్వారా నీలో ఉద్భవించే ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము అనే ఆత్మ ఫలములు కలిగియుండి ఐక్యతను కాపాడుకుంటూ సాత్వికముతోను సంపూర్ణ వినయముతోను నడుచుకోవాలని మిమ్మును బతిమాలుతున్నాను అని పౌలు భక్తుడు అంటున్నాడు. ఎందుకంటే ఓర్పు, ప్రేమ, ఐక్యత లేకుంటే సంఘమైనా, కుటుంబమైనా చీలిపోతుంది. ఒకరిని ఒకరు ప్రేమిస్తూ సహిస్తూ ముందుకు సాగాలి. దేవుడప్పగించిన బాధ్యతలు నమ్మకముగా నిర్వహించాలి. ఎదురుశక్తులు, పోరాటములు, నిందలు, అవమానములు తప్పక ఉంటాయి గాని ఓర్పుతో సహిస్తూ యేసువైపు చూస్తూ ముందుకు సాగినప్పుడు దేవుడు అన్నిటిలో నీకు అత్యధికమైన విజయం అనుగ్రహిస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయ!!

**ప్రార్థన :** కృప గల దేవా, అవమానము నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి నిన్ను మాదిరిగా పెట్టుకొని మా విశ్వాసయాత్రలో ఓర్పుతో ముందుకు సాగే కృపనివ్వండి. శ్రమ ఓర్పును కలుగజేస్తుంది. గనుక శ్రమలయందు ఆనందించుట నేర్పించుమని, ఓర్పుతో నీవు మాకిచ్చిన బాధ్యతలు నమ్మకముగా చేయడానికి సహాయము చేయుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ – ఆమెన్.

